

వివరాలు లోపలి పేజీల్లో

రైతులను దోచుకోవడం ఆగేదెప్పుడు?

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 18 అక్టోబరు , 2025 | పేజీలు : 06

# 72 గంటల్లో రైతుల ఖాతాలలో డబ్బులు జమ

## రాష్ట్రంలో అత్యధిక ధాన్యం పండించే జిల్లాలలో నల్లగొండకు 2వ స్థానం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ(తిప్పర్తి):** రైతులు ధాన్యం అమ్మిన డబ్బుల కోసం నిరీక్షించాల్సిన అవసరం లేదని, 72 గంటల్లో వారి ఖాతాలలో జమ చేస్తామని, ఒకవేళ డబ్బులు జమ కాకుంటే తనకు నేరుగా ఫోన్ చేయవచ్చు అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ధనవంతుల మాదిరిగానే సన్నబియ్యం తినాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పెదలందరికీ రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నదని, అందువల్ల సన్నబియాని ఎక్కువగా పండించాలన్నారు. నిజామాబాద్ జిల్లాలో 75సన్నబియ్యం పండిస్తున్నారని, అందువల్ల నల్లగొండ జిల్లాలో సైతం సన్నబియ్యనికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. శుక్రవారం అయన తిప్పర్తి మండలం,కంకణాల పల్లి,అంతాయ గూడెం, మామిడాలపల్లి గ్రామాలలో ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రారంభించారు. అంతేగాక కంకణాలపల్లి లో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.మండల కేంద్రంలో దాన్యాన్ని తరలించే లారీలను జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మాట్లాడుతూ రైతుల కళ్ళల్లో సంతోషాన్ని చూడడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. అందుకే ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం ఖరీఫ్ ధాన్యం అమ్మిన రైతులకు డబ్బులు చెల్లించేందుకుగాను రూ. 25వేల కోట్లు క్యాబినెట్ కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోనే జిల్లా అత్యధికంగా ధాన్యం పండించే రెండవ జిల్లాగా నిలిచిందని, అయితే రైతులు సన్న ధాన్యాన్ని ఎక్కువగా పండించాలన్నారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా 6600 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టామని,4500 కోట్ల రూపాయలకు ఇటీవలే క్యాబినెట్ అనుమతి తీసుకున్నామన్నారు. త్వరలోనే టెండర్లు పిలిచి జనవరిలో రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్లు,గ్రామాల నుండి మండలాలకు సింగిల్ రహదారి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ధాన్యం లారీలకు జండా ఊపి ప్రారంభించారు. అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,డిఎస్ఓ వెంకటేష్,పౌర సరఫరాల డిఎం గోపికృష్ణ ,డి సిఓ పత్యానాయక్, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజంలో మార్పు

## అబ్దుల్ కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : ఆకాశమే హద్దుగా కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని చెప్పిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ విద్యార్థులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలోని సమావేశ మందిరంలో మహిళ, శిశు, వికలాంగులు, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలిక దినోత్సవం 2025 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేటకు కొత్తగా వచ్చినప్పుడు ఆబర్షన్ చేయడం ద్వారా ఒక మహిళ మృతి చెందినట్లు తెలియడంతో తనకు బాధ కలిగిందని చైతన్యవంతమైన జిల్లాలో కూడా ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. సమాజంలో ఉన్న మహిళా సమస్యలను పరిష్కరించేందుకు ఒక వ్యవస్థ రూపంలో ధృడ సంకల్పంతో ముందుకెళ్ళాలని ఒక నిర్ణయం తీసుకొని బాలికా చైతన్యం పేరిట ప్రతి పాఠశాలలో విద్యార్థులకు పోలీస్, వైద్య, ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ, విద్యా శాఖల ద్వారా నెలకు 4 వారాలలో ఏదో ఒక వారం సమాజంలో ఉన్న సమస్యలపై, పోషణ, భద్రత, సైబర్ నేరాలు, మహిళా సాధికారత, కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. విద్య ద్వారా ఏది తప్పు, ఏది ఒప్పుఅనేది తెలుస్తుందని, విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు పొందవచ్చని చెప్పారు. జీవితంలో సామాజికంగా, ఆర్థికంగా స్థిరపడవచ్చన్నారు. విద్యార్థులు కలాం స్ఫూర్తితో కలలు కని వాటిని సాకారం



చేసుకోవాలని కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు మాట్లాడుతూ లింగ వివక్ష సమస్యను మొగ్గ దశలోనే నిర్మూలించాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పోలీస్ బృందం వారు మహిళలు, బాలికల రక్షణ, చదువు గొప్పతనంపై పాడిన పాటలను తిలకించారు. డిడబ్లుఓ నరసింహా రావు, సిడబ్లుసి చైర్మన్ రమణారావు, డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్, షీ టీం స్టేషన్ ఎస్‌హెచ్ఓ నీలిమ, జిసిడిఓ పూలన్ పాల్గొన్నారు.



# సకాలంలో ధాన్యం కొనుగోళ్లు

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/ భూదాన్ పోచంపల్లి** : సకాలంలో ధాన్యం కొనుగోల్లు పూర్తి చేసి రైతులకు మేలు జరిగేలా అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని కొనుగోలు జరిగిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఆయన పోచంపల్లి పిఎసిఎస్, రేవణపల్లి, గోసుకొండ గ్రామాలలో మెప్మ ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్థి చేయాలని తెలిపారు. రైతులు వర్షాలకు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకుని కాపాడుకోవాలని కోరారు. గతంలో ఎన్నడు లేని విదంగా అధికారులతో రివ్యూ మీటింగ్‌లు పెట్టి వడ్ల కోనుగోల్లు వేగవంతం చేయడంలో ప్రభుత్వం ముందుందని అన్నారు. భారతదేశంలోనే ధాన్యం కొనుగోలు తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉన్నదని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య రీతిలో జిల్లా అధ్యక్షుడి నియమాకం

### ఎఐసిసి పరిశీలకుడు శరత్ రౌత్

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్** : అఖిలభారత కాంగ్రెస్ పార్టీ నాయకులు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచన మేరకు ప్రజాస్వామ్య రీతిలో భారతదేశ వ్యాప్తంగా జిల్లా అధ్యక్షులు నియమాకం ఉంటుందని ఏఐసీసీ పరిశీలికలు ఒరిస్సా రాష్ట మాజీ మంత్రివర్యులు శరత్ రౌత్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ ఆదేశాలతో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంపిక సంబంధించి ఏఐసీసీ పరిశీలికలు ఒరిస్సా రాష్ట మాజీ మంత్రివర్యులు శరత్ రౌత్ పిసిసి అబ్జర్వర్ రఘునాథ్ హాజరైయారు. ఈ సమావేశం కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏఐసీసీ పరిశీలికలు శరత్ రౌత్ మాట్లాడుతూ గ్రామస్థాయి కాంగ్రెస్ కార్యకర్త నుండి ప్రజాసంఘాల నుంచి ప్రజల్లో మమేకమైన కాంగ్రెస్ పార్టీ పట్ల విధేయత పార్టీ పట్ల క్రమశిక్షణగా ఉన్న వ్యక్తులను నియమించడం కోసం ప్రజా స్వామ్య రీతిలో ఈ ఒక్క ఎన్నిక ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.





## పొగాకు రహిత యువత కార్యక్రమం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని మునిపంపుల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక హెచ్ఈవో గోపాల్, హెచ్ఎం డి.స్వామిలు విద్యార్థులకు సిగిరెట్లు, బీడీలు, గుట్కా, జర్దా, పాన్ మసాలా, హుక్కా వంటి రూపాల్లో పొగాకు వాడకం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. పొగాకు వాడడం వల్ల శ్వాసం సంబంధిత వ్యాదులు సంభవించే ప్రమాదం ఉందని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. అనంతరం పొగాకు రహిత యువత నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేసి ర్యాలి నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు గౌసియా, స్వరూప, ఆశా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బంద్ విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించనున్న బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం అన్నారు. శుక్రవాంరం ఆయన ఆయన మాట్లాడుతూ బంద్‌ను బీఆర్ఎస్ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బదుల రమేష్, సోషల్ మీడియా అధ్యక్షుడు ఆవుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుస్తున్న లేబర్ కోడ్ రద్దు కోసం కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ మండల కార్యాలయంలో జరిగిన మండల మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల మూలంగా పనిగంటల విధానం పెరిగి కార్మికుల శ్రమ దోపిడి గురవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు, జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు కోట సంధ్యారాణి, బందెల భిక్షం, నకిరేకంటి రాము, వంగాల మారయ్య, బుడ్డ ప్రసాద్, జయమ్మ, బూడిద భిక్షం, వేముల సైదులు, బైకాని నర్సింహా, గాదె ఎల్లయ్య, పాలం అంజయ్య, వడ్లకొండ రమేష్ పాల్గొన్నారు.




## బి.ఆర్. గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై ఇటీవల జరిగిన దాడి యత్నాన్ని నిరసిస్తూ బహుజన ప్రజాశక్తి ఆధ్వర్యంలో శుక్రవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అలాగే సందీప్ కుమార్ ఐపీఎస్ అధికారి ఐజీ చండిఘర్‌ల ఆత్మహత్య ఉదంతాలు అగ్రకుల పిచ్చికి అహంకారా ఉన్మాదానికి నిలువెత్తు నిదర్శనమని విమర్శించారు. అక్షర జ్ఞానం లేని అగ్రకుల పెద్దమనుషుల కంటే చదువుకున్న ఉన్నత అధికారుల నుండే ఈ కులవివక్షత ఎక్కువ ఎదురవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ సాధించాలని తలపెట్టిన తెలంగాణ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బంద్‌కు ప్రజా సంఘాలు బీసీ సంఘాలు బహుజన ప్రజాశక్తి ఎమ్మార్పీఎస్ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు కూడా అందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బహుజన ప్రజాశక్తి కన్వీనర్ నల్ల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, పెద్దల లింగస్వామి, కొమ్ము లక్ష్మణ్, చెరుకు నరసింహ, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు ఉపయోగం



**ప్రజాపక్షం/మోటకొండూరు :** నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు చాల ఉపయోగకరం అని ప్రతి ఊరిలో ప్రతి ఇంటికి సిసి కేమారాలు అమర్చుకోని పోలీసులకు సహకరించాలని యాదగిరిగుట్ట రూరల్ సిఐ మాదాసు శంకర్ అన్నారు. ఆయన శుక్రవారం మోటకొండూర్ మండలంలోని ఇక్కుర్తిలో మోటకొండూర్ ఎస్సై అశోక్‌తో కలిసి సిసిటివి కెమెరాలు ఏర్పాటు గురించి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సిసి కెమెరాల ఏర్పాటు ఆవశ్యకత, నేరాలు జరిగితే వెంటనే వాటిని రికవరీ చేసే విషయంలో సీసీ కెమెరాలు తోడ్పడతాయని, గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరా ద్వారా నియంత్రించవచ్చని, సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిరబోయిన మల్కయ్య, బోయిని ఝాన్సీ, చామకూర రవీందర్ రెడ్డి, దడిగే పరశురాములు, శిరబోయిన నరసింహులు, కందుల చిరంజీవి, ఉమా శంకర్, సాయి మల్లయ్య పోలీసు సిబ్బంది జలీల్, వెంకటేష్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అనుమానస్పద స్థితిలో మహిళా మృతిచెందిన సంఘటన అడవిదేవులపల్లి మండల కేంద్రంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. తన భార్య ఆత్మహత్య చేసుకుందని మృతదేహాన్ని మిర్యాలగూడలోని ఏరియా ఆసుపత్రికి తరలించగా నా కూతురిని భర్త, అత్తమామలు హత్య చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని న్యాయం చేయాలని కుటుంబసభ్యులు ఆందోళనకు దిగిన సంఘటన శుక్రవారం మిర్యాలగూడలో చోటు చేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం బాపన్‌భాయ్ తండాకు చెందిన రజితను అడవిదేవులపల్లి మండలంలోని బాల్నెపల్లి గ్రామానికి చెందిన రూపావత్ ఆంజనేయులుకు ఇచ్చి 2015లో వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు కవలలుగా ఉన్నారు. ప్రస్తుతం ఈ దంపతులు అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఉన్న తేజ టాలెంట్ స్కూల్‌ను నడిపిస్తున్నారు. ఆంజనేయులు వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో వీరి మధ్య గత కొన్ని నెలలుగా కుటుంబ కలహాలతో తరుచూ భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నట్లు తండ్రి పరుశురాములు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా గురువారం రాత్రి రజిత ఆత్మహత్య చేసుకుందని, ఏరియా ఆసుపత్రిలో ఉందని ఆంజనేయులు తన స్నేహితుడైన కృష్ణనాయక్‌తో రజిత తల్లిదంపడ్రులకు సమాచారం అందించారు. దీంతో ఆసుపత్రికి వచ్చిన మృతురాలి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు రజితను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని భర్త ఆంజనేయులు, అత్త బాజు, మామా సూర్య, మరిది భోగ్య కారణమని వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏరియా ఆసుపత్రి ముందు ధర్నా, గాంధీ విగ్రహం వద్ద రాస్తారోకో చేశారు.

## సాక్షి ఎడిటర్‌పై అక్రమ కేసులు ఎత్తివేయాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డిపై ఏపీ ప్రభుత్వం అక్రమ కేసులను పెట్టడాన్ని నిరసిస్తూ శుక్రవారం మిర్యాలగూడ జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, పత్రిక స్వేచ్ఛను కాపాడాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటూ జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వాడపల్లి రమేష్, ఖాజా నాజీమొద్దిన్, ఎండి.అస్లాం, అయూబ్, కాతోజు నాగాచారి, పుప్పాల యాదగిరి, రంగా శ్రీనివాస్, నామిరెడ్డి నరేందర్‌రెడ్డి, సునీల్, జంగా లక్ష్మణ్, రాచకొండ రమేష్, బాలాజీ రావు, కరుణాకర్, అశోక్, వేణుగోపాల్‌రెడ్డి, వెంకన్న, రామకృష్ణ, శేఖర్, వెంకటేశ్వర్లు, హరీష్, తోఫిక్, రఫీ, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## గో విజ్ఞాన పరీక్షలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/ రామన్నపేట:** గో సేవా విభాగం ఆధ్వర్యంలో గురువారం భువనగిరిలో నిర్వహించిన జిల్లా స్థాయి గో విజ్ఞాన పరీక్షలు 2025లో మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు వి.శరణ్‌తేజ్ జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి, ఎస్.సింధు తృతీయ బహుమతి, కె.గీతాంజలి, బి.ప్రణీత్‌రెడ్డి కన్సోలేషన్ బహుమతులు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెట్ గంగుల నరేందర్‌రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు డిఈవో సత్యనారాయణరెడ్డి బహుమతులు అందచేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ బి.యాదగిరి, అకడమిక్ డైరెక్టర్ జె.మణి తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, మురళీ, రషీద్, మల్లేష్, అలీం, ప్రవీణ్, పూనం దాస్, ఉమారాణి, మహాలక్ష్మి , లావణ్య, లక్ష్మి దేవి, వినోద, ఫరియాదాస్, కరుణ, శ్రావణి, విజయలక్ష్మి , మమత, చైతన్య, శైలజ, లావణ్య, మాధవి, మమత, కవిత, ఉమారాణి, అనూష పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని దరఖాస్తు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ఎంపికలో భాగంగా శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన అభిప్రాయ సేకరణలో తనకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నట్లు టీపీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృధ్వీరాజ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణకు విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకులు సంజయ్ రౌత్‌కు డీసీసీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. తాను ఎన్ఎస్‌యుఐలో, యువజన కాంగ్రెస్‌లో, పీసీసీ కార్యదర్శిగా పనిచేశానని, డీసీసీ అధ్యక్షుడిగా అవకాశమిస్తే పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానన్నారు.

## యాదాద్రి క్షేత్రంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి దంపతులు పూజలు

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారిని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్, డిసిసిబి మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్ రెడ్డి దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి సాంప్రదాయంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో శ్రీస్వామి అమ్మవార్ల దర్శించుకుని, వచ్చే నెల నవంబర్ 7వ తేదీన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రెండవ కుమార్తె హర్షిత వివాహం నిహాంత్‌తో జరగనున్న నేపథ్యంలో శ్రీస్వామి వారి పాదాల వద్ద మొదటి పత్రికను పెట్టి పూజలు నిర్వహించారు. శ్రీ స్వామివారిని దర్శించుకున్న గొంగిడి దంపతులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ప్రోటోకాల్ అధికారి రాజన్ బాబు శ్రీ స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్ ఉన్నారు.






## రాష్ట్రస్థాయి జానపద నృత్య పోటీలకు కోదాడ విద్యార్థినులు

**ప్రజాపక్షం/కోదాడ:** సూర్యాపేట జిల్లా బాలభవన్‌లో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలలో కోదాడ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు మదీనా, ప్రవళిక, నస్రీన్, అన్వ, ఫాతిమా, మైమూన్‌ల జట్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు శుక్రవారం ఇచాంర్జి హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి తెలిపారు. నృత్య జట్టుకు కోచ్‌గా వ్యవహరించిన ఎల్. దేవరాజు, కె.అశోక్‌గౌడ్‌లను ఉపాధ్యాయులు అభినందించారు.

## ఫ్రెషర్స్ డే వేడుకలు.....




**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణ పరిధి నయానగర్‌లోని కోదాడ విజన్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగ కళాశాల కరస్పడెంట్, ప్రిన్సిపాల్ గోలి సైదయ్య మాట్లాడుతూ సంస్కృతి వేడుకలు విద్యార్థులలో స్నేహ భావాన్ని పెంపొదిస్తాయన్నారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అంజత్, డైరెక్టర్ అశోక్‌రావు, శ్రీనివాసరావు, షరీఫ్, సైదిరెడ్డి, సీతారాం, సాధిక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ నిరసన ప్రదర్శన, ర్యాలీ




**ప్రజాపక్షం/కోదాడ:** సుప్రీంకోర్టు ఛీప్ జస్టిస్ బిఆర్ గవాయిపై దాడిని ఖండిస్తు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల అధ్వర్యంలో శుక్రవారం కోదాడ పట్టణ రంగాథియేటర్ సెంటర్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించి. అనంతరం ర్యాలీగా తహసీల్దార్ కార్యలయానికి చేరుకుని డిప్యూటి తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏపూరి రాజు, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, యలమర్తి రాము, వడ్డేపల్లి కోటేష్, కర్ల విజయరావు, కర్ల కాంతరావు, గంధం పాండు, చీమ శ్రీనివాసరావు, పులి నాగేశ్వరావు, కొత్తపల్లి అంజయ్య, ఏపూరి సత్యరాజు, పాతకోట్ల నాగరాజు, దుడ్డెల గోపి, వెంకన్న పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన గంజి శ్రీశైలం, వరిగంటి లక్ష్మీ నర్సయ్య, పేద ముస్లీం మైనారిటీ మహిళాయండి యాకుబ్ బీ అనార్యోంతో ఇటీవల మృతిచెందారు. మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయంను బీఆర్‌యస్ పార్టీ జిల్లా నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మైనారిటీ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ కీలకం






**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మన నిత్య జీవితంలో పనిచేస్తున్న ప్రదేశాల్లో, వేరే ఎక్కడైనా ఏదైనా సంఘటనల వల్ల వ్యక్తులు పడిపోతే వెంటనే అట్టి వ్యక్తులకు సీపీఆర్ చాలా కీలకమని, అత్యవసర పరిస్థితుల్లో ఒక మనిషిని మాక్సిమం ప్రాణాలతో కాపాడుకునే అవకాశం సీపీఆర్ ద్వారా కలుగుతుందని 108 సిబ్బంది తెలియచేశారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో ఆరోగ్య కేంద్రం, పోలీస్ శాఖ, మండల అధికారుల సమక్షంలో సీపీఆర్ ఎలా చేయాలి, ఒక వ్యక్తిని ఎలా కాపాడుకోవచ్చు అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల మెడికల్ ఆఫీసర్, మోటకొండూర్ ఆఫీసర్, పోలీస్ శాఖ, తుర్కపల్లి108 సిబ్బంది శశి కిరణ్, పైలెట్ రాకేష్, రెవెన్యూ, మండల అధికారులు, ఆశావర్కర్లు, పాఠశాలటీచర్లు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** సిపిఆర్ పై అవగాహనా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భువనగిరి పట్టణ ప్రాంతంలో బాయ్స్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్లో మార్నింగ్ వాకింగ్ కు వచ్చిన వాళ్లకు సిపిఆర్ పై 108 సిబ్బంది ఈఎంటి విశ్వం, పైలెట్ అభిలాష్ అవగాహన కల్పించారు. అవగాహన కల్పించినందుకు అక్కడికి వచ్చిన పెద్దలు మార్నింగ్ వాకర్ అసోసియేషన్ తరపున 108 సిబ్బందికి ప్రశంసించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీసు ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని నల్లగొండ జిల్లాలో గల ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిల్మ్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ తెలియజేశారు. శుక్రవారం నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానించడం జరుగుతుందన్నారు. పోలీస్ ఫ్లాగ్ డే, పోలీసు అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21 నుంచి 31 వరకు నిర్వహించనున్న వారోత్సవాలలో భాగంగా అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన,ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాలలో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2024 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటి వరకు తీసిన 3ఫోటోలు, తక్కువ నిడివి 3 నిమిషాలు గల షార్ట్ ఫిలిమ్స్ మాత్రమే ఈ పోటీల నామినేషన్లకు పంపించాల్సి వుంటుందని తెలిపారు. షార్ట్ ఫిలిమ్స్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10X8 సైజ్ 3ఫోటోలను పెన్ డ్రైవ్లో సాఫ్ట్ కాపీ ని రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈ నెల 23 వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐటీ కోర్ సెక్షన్ విభాగంలో అందజేయాలని కోరారు.

## సాక్షి ఎడిటర్‌పై కక్షసాధింపు చర్య ఆపాలి



**ప్రజాపక్షం/చండూరుః** సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ్యరెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని , పత్రికలపై కక్ష సాధింపు సరికాదని ప్రెస్ క్లబ్ ,అఖిలపక్షనాయకులు అన్నారు. శుక్రవారం చండూరు ఆర్డీఓ కార్యాలయం వద్ద సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ్య రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని చండూరు ప్రెస్ క్లబ్ , అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు ముక్తకంఠంతో ఖండించారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలకు ,ప్రభుత్వానికి మద్య వారధిగా అను నిత్యం పని చేస్తున్న పత్రికారంగాలపై దాడులు చేయడం సరైన పద్దతి కాదని అన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఏఓ పద్మకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ,ఏఎంసి డైరెక్టర్ నల్పరాజు రామలింగయ్య , మాజీ ఎంపిపి తోకల వెంకన్న, సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ , బిజెపి చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ . బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పెద్దగోని వెంకన్న గౌడ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కురుపాటి సుదర్శన్ ,సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు దోటి వెంకన్న, మీడియా ప్రతినిధులు వంగూరి నగేష్ , బోయపల్లి వెంకటేశం , కర్నాటి వెంకటేశం , గంట శ్రీను, జక్కలి నాగరాజు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో ధాన్యం సేకరణ షురూ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మున్సిపాలిటీ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పరిధిలోని మహిళ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రంను శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఎండి.హరి కృష్ణ, డిసిఎస్ఓ రోజా రాణి, తహసిల్దారు శ్రీనివాస్ రెడ్డిచ, తహసిల్దార్ మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుత్తా వెంకట్ రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ శైలజ, మెప్మ జిల్లా అధికారి రమేష్ బాబు, ప్రజా ప్రతినిదులు, మహిళ సంఘ సభ్యులు రైతులు పాల్గొన్నారు.



## పత్తి రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** పత్తి రైతులు సిసిఐకి అమ్మేవారు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని ఏఓ పాండురంగాచారి శుక్రవారం ఓప్రకటనలో తెలిపారు. పత్తి రైతులు తమ పంటనమోదుకు ఏపోన్ నెంబర్ లింక్ ఉందో అదే నెంబర్ నుండి కపాస్ కిసాన్ యాప్‌లో లాగిన్ అయిస్లాట్ బుక్ చేసుకుని ఏ తేదిన ఏ మిల్లుకు బుక్ చేసుకున్నారో అదే రోజు సంబంధించిన మిల్లుకు పత్తి తీసుకెల్లాలి పోన్ నెంబర్ మారినట్లు ఐతే, లింక్ లేకపోతే సరి చేయడానికి ఏఈఓలు ఈ తేదిలలో ఆయా రైతు వేదిక క్లస్టర్‌లలో అందుబాటులో ఉంటారు. తేదీ 17న అడ్డగూడూరు క్లస్టర్‌లో కంచనపల్లి, గట్టుసింగారం క్లస్టర్‌లో గట్టుసింగారం, చౌల్లరామారం క్లస్టర్‌లో చౌల్లరామారం. 18న అడ్డగూడూరు,వెల్దెవి, ఆజీంపేట, చినపడిశాల. 20న గోవిందాపురం, కొండంపేట, జానకిపురం, 22న రేపాక, లక్ష్మీ దేవికాల్వ, ధర్మారం, చిర్రగూడూరు, 23న బొడ్డుగూడెం, కోటమర్తి గ్రామాల్లో అందుబాటులో ఉంటారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ పాండురంగాచారి కోరారు.

## బంద్‌కు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్‌కు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అన్నభీమోజు నాగార్జునచారి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్రంలోని బీజేపీపై, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. కాని ఈ రెండు పార్టీల వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బీసీలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. సమావేశంలో పెద్ది శ్రీనివాస్‌గౌడ్, చిర్ర మల్లయ్యయాదవ్, మట్టపల్లి సైదులుయాదవ్, గుడిసె దుర్గాప్రసాద్, ప్రసాద్, బాల సత్యనారాయణ, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, ఎండి.షోయబ్, చిరంజీవి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బంద్ విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం ః** మండల కేంద్రం రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో అఖిలపక్ష రాజకీయ ప్రజాసంఘాల సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం 18న జరిగే తెలంగాణ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీల న్యాయ హక్కుల సాధన కోసం ప్రారంభమైన సామూహిక ప్రయత్నమని పేర్కొన్నారు. అదేవిధంగా ఎటువంటి రాజకీయ వ్యతిరేకతతో సంబంధం లేని ప్రజా హక్కుల ఉద్యమం అని అన్ని వర్గాలు, అన్ని కులాలు, అన్ని రాజకీయ శక్తులు బీసీ హక్కుల సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. బిసి ఐక్య రాజకీయ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పత్తిరైతులు కపాస్ కిసాన్ మొబైల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి

**ప్రజాపక్షం/చండూరుః** పత్తి పండించిన రైతు సిసిఐకి పత్తి అమ్మాలంటే ముందుగా ప్రతి రైతు వ్యక్తిగతంగా కపాస్ కిసాన్ అనే మొబైల్ ఆప్‌ను ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి చంద్రిక శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తమ మొబైల్ నెంబర్ లాగిన్ అయి స్లాట్ బుక్ చేసుకొని ,స్లాట్ బుక్ అయిన తేదీకి ఎంచుకున్న మిల్లుకు పత్తిని తీసుకొని వెళ్లాలని తెలిపారు. ముందస్తుగా స్లాట్ బుక్ చేసుకోకుంటే సిసిఐలో కొనుగోలు చేయరని అన్నారు. ప్రతిరైతు తమ ఫోన్ నెంబర్ అక్టివేషన్ అయి ఉండాలని అన్నారు. అక్టివేషన్ లేనివారు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద అక్టివేషన్ చేయించుకోవాలని తెలిపారు.



## కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : భువనగిరి పిఎసిఎస్ ఆధ్వర్యంలో భువనగిరి మండలం తుక్కాపురంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరిస్తుం దని సకాలంలో ధాన్యం కొనుగోలు చేస్తుందని చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతుందని తెలియజే శారు. రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రతీ గింజ కొంటాం



ప్రజాపక్షం/ రామన్నపేట: రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మండల కేంద్రం తోపాటు భోగారం, ఇంద్రపాలనగరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భూక్యానాయక్, వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లా రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, అధికా రులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



ప్రజాపక్ష/సంస్థాన్ నారాయణపురం : సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న కల్యాణలక్ష్మి పథకం కింద చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలో జరిగింది. మండలంలోని 40 మంది లబ్ధిదారులకు రూ.44 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

## సిపిఆర్‌పై అవగాహన

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో శుక్ర వారం మండల వైద్యాధికారి డా. ప్రవీణ్‌కుమార్ ఆధ్వ ర్యంలో సిపిఆర్ పై రెవెన్యూ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, విద్యాశాఖల సిబ్బందికి సిపిఆర్ శిక్షణ అధికారి డా. హేమంత్‌కుమార్ కార్డియో పల్మనరీ రీససిటేషన్ (సిపి ఆర్)పై అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్ర మంలో ఎంపిడివో చంద్రీరాణి, ఎంఈవో రాములు, సిహెచ్‌వో వెంకటేశం, హెచ్‌వి కరుణ, హెచ్‌ఏ రవి, ఎంఎల్‌హెచ్‌పిలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంఆర్‌పిఎస్ నిరసన





ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్‌గవాయి దాడి చేసిన వ్యక్తిపై ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం సిగ్గు చేటు, కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవా లని ఎంఎస్‌పి అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. గవాయిపై దాడిని నిరసిస్తూ ఎంఆర్‌పిఎస్,ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వ ర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శనను చేపట్టరు. ఈ నిరసన కార్యక్ర మంలో నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జ దేవయ్య మాదిగ, మహిళా జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ, పట్టణ అధ్యక్షుడు మాసారం వెంకన్న, జిల్లా నాయకులు మల్లేపల్లి రాంబాబు, బీపంగి యాదయ్య, బీపంగి చంటి, బొజ్జ నవీన్, శ్రీకాంత్, పందుల వెంకటేష్, గునుగుంట రవి, బొజ్జ అభి, బొజ్జ ఇస్తానంద్ లు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/వేములపల్లి: ఈనెల 7 న భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై జరి గిన దాడి దళితులపై జరిగిన దాడిగానే పరిగణించా లని ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు పుట్టల సందీప్ మాదిగ అన్నారు దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షపడేలా చూడాలని శుక్రవారం మండల తహసిల్దార్ హేమలతకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు ఇరుగు ఎల్లయ్య మాదిగ,పెదమం ప్రసాద్ మాదిగ, పగడాల నాగయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవ సాయ పరపతి సంఘం సర్వసభ్య సమావేశం శుక్ర వారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ లింగాల భిక్షం అధ్యక్షతన సాదాసీదాగా జరి గింది. ఈసమావేశంలో చైర్మన్ లింగాల భిక్షం మాట్లాడుతూ రైతులు సకాలంలో సహకార రుణా లను చెల్లించి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడిని పొందాలని సూచించారు. మండలంలోని పిఏసిఎస్, ఐకెపి కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తేమ శాతం లేకుండా తీసుకువచ్చి ప్రభుత్వం అంది స్తున్న మద్దతు ధరను పొందాలని అన్నారు. ప్రభుత్వం సన్నాలకు రూ. 500 బోనస్ అందజే యడం జరుగుతుందని తెలిపారు. రైతులకు సకా లంలో ఎరువులు, విత్తనాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం బ్యాంక్



లావాదేవిల నివేదికను చదివి వినిపించారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గడ్డమీది పాండరి మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించడంలో పాలకవర్గం ముందుండాలని, ఇందులో భాగంగా సిసి బ్యాంక్ సుద్దాలలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను వెంటనే ప్రారంభించాలని, రైతులకు ఎరువులు, విత్తనాలను సబ్సిడి ధరలకు అందించి వ్యవసాయాన్ని ప్రోత్స హించాలని కోరారు. సింగారం ఉప్పలయ్య, కొము రయ్య, విద్యాసాగర్‌రెడ్డి, శ్రీను, కుమార్, బ్యాంక్ సిబ్బంది సిఈవో నాగయ్య, హనుమంతు, సోమన్న, ప్రదీప్, రేణుక, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కపాస్ కిసాన్ యాప్‌ను సద్వినియోగం



ప్రజాపక్షం/దేవరకొండ; పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ రెవెన్యూ పరిధిలో ఉన్న పత్తి పంటలను ఆయన పరిశీలించారు. అనం తరం దేవరకొండ సహాయ వ్యవసాయ సంచాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తి రైతు తాను పండించిన పంట వివరాలను కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ యాప్‌ను ప్లేస్టోర్ నుండి ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, ఎలా పంట వివరాలు నమోదు చేయాలో స్వయంగా రైతులకు చూపిం చారు. రైతులే స్వయంగా సిసిఐకి తమ పత్తి పంటను అమ్మి మద్దతు ధరను పొందవచ్చని అన్నారు. సరైన మొబైల్ నెంబర్ లేక పక్షంలో ఏఈవోను సంప్రదించి సరైన నెంబర్‌ను నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రవికుమార్, ఏఈవోలు అభి లాష్, బాలాజీ, నీలిమ రైతులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వ ర్యంలో శుక్రవారం మోత్కూర్ మార్కెట్ కమిటి చైర్మన్ నూనెమంతల విమల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తేమ శాతం లేకుండా, తాలు లేకుండా తీసుకొని వచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతులు దళారుల మాటలు నమ్మి మోసం పోవద్దని సూచించారు. సన్నాలకు రూ. 500 బోనస్ కూడా అందజేయడం జరుగుతుందని



తెలిపారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లింగాల భిక్షం, డిటి నీలిమ, మాజీ ఎంపిపి వెంకటే శ్వర్లు, గ్రామ పరిపాలన అధికారి లింగయ్య, మండల వ్యవసాయ అధికారి క్రాంతికుమార్, కొము రయ్య, విద్యాసాగర్, సీఈవో నాగయ్య, హను మంతు, సోమయ్య పాల్గొన్నారు.



## గుమ్ములకు అవకాశం ఇవ్వాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : గత 25 సంవత్సరాలనుండి నల్ల గొండ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తున్న మాజీ జడ్‌పి టిసి,మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి కి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అవకాశం కల్పించాలని ఏఐసీసీ మాజీ సెక్రటరీ బిస్వరంజన్ మహంతి ని కలి సిన నల్లగొండ పిఏసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగార్జుత్నం రాజు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ విధేయుడైన పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డికి డిసిసి పదవి ఇస్తే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టపడుతుందని, పార్టీకి న్యాయం చేస్తా దని తెలిపారు. అదేవిధంగా ఓబిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ పాదం అనిల్ కుమార్,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ముక్కెర శ్రీనివాస్ యాదవ్, కట్ల అనంతరెడ్డి, నాంపల్లి నరసింహ, నాంపల్లి భాగ్య, మాజీ కౌన్సిలర్ జూలకంటి శ్రీనివాస్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ నాయకులు కెవిఆర్ సతీష్, బోరిగం రంజిత్, బొడ్డుపల్లి రాజేష్ తది తరులు ఉన్నారు.

## మీరాజుద్దీన్‌కు నివాళులు



ప్రజాపక్షం/వేములపల్లి : మిరాజ్ ఉద్దీన్ లాంటి ఆఫీసర్ అరు దుగా దొరుకుతారని ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అంకెపాక జనార్ధన్ అన్నారు.ఉపాధి హామీ ఈసీ,ఇన్చార్జి ఎపిఒ మిరాజ్ ఉద్దీన్ అకాల మరణం చెందడంతో ఆయన చిత్రపటానికి సల్కునూరు, గ్రామపంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అంకెపాక జనార్ధన్ పంచాయతీ కార్యదర్శి దివ్యతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో గ్రామపంచాయతీ సిబ్బంది దుర్గే సైదులు జిపిఒ వెంకటే శ్వర్లు, పోస్ట్ ఆఫీస్ బిపిఎం సాయి, ఉపాధి హామీ కూలీలు బక్కమ్మ, జ్యోతి,సరిత,వెంకన్న ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## '108' సేవలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/నందికొండ: తెలంగాణ రాష్ట్ర 108 అంబులెన్స్ లో పనిచేసే ఈ ఎం టీ పైలెట్లు అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఆడిట్ అధికారికి సుధాకర్ అన్నారు. సందర్భంగా ఆయన శుక్రవారం స్థానిక ఏరియా కమల నెహ్రూ ఆసుపత్రిలో ఉన్న 108 అంబులెన్స్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 108 అత్యవసర సేవలకు సంబంధించిన సిబ్బంది, ముఖ్యంగా డ్రైవర్లు, వైద్య సహాయకులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండా లని. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడటానికి, వైద్య సహాయం అందించడానికి వీరు ఎల్లవేళలా అప్రమత్తంగా, తక్షణమే స్పందించేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వైద్య అత్యవసర పరిస్థితులు ఎప్పుడైనా సంభవించవచ్చని అందుకు 108 సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, కాల్ వచ్చిన వెంటనే స్పందించడానికి సిద్ధంగా ఉండాలని అత్యవసర సమయంలో ప్రజలు 108 కు కాల్ చేసినప్పుడు, వారిని వీలైనంత త్వరగా ఆదు కోవాలన్నారు.





## కొనుగోలు కేంద్రాల సద్వినియోగం

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీనగర్‌లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు తేమ శాతం 17 శాతం ఉండే విధంగా ధాన్యం ఆరబెట్టాలని, తడిసిన ధాన్యం లారీలలో నేరుగా పంపాలని లేనట్లయితే మిల్లుల దగ్గర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, దండు మైసమ్మ ఆలయ చైర్మన్ తంగెళ్ళ కరుణాకర్ రెడ్డి, చింతమల్ల రమేష్, రెబల్ శ్రీను పాల్గొన్నారు.

## గ్రోమోర్ నూతన భవనం ప్రారంభం



**ప్రజాపక్షం/మోతె :** మండల కేంద్రంలో గ్రోమోర్ నూతన భవనాన్ని శుక్రవారం మన గ్రోమోర్ మార్కెటింగ్ రిటైల్ అధికారి ప్రతాప్‌బాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి ఎంఆర్‌పి ధరలకు రైతులకు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందిస్తూ గత 12 సంవత్సరాలుగా పనిచేయడం జరుగుతుందన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా తమ సంస్థ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా మార్కెటింగ్ మేనేజర్ జి తిరుపతిరెడ్డి, ఏరియా రిటైల్ కంట్రోల్ అధికారి బాలకృష్ణ, స్టోర్ మేనేజర్ రవి గౌడ్, ఫీల్డ్ అధికారి సురేష్, అంబేద్కర్, ఉప్పలయ్య, రైతులు నర్సిరెడ్డి, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ బహూకరణ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని హనుమాన్ పేట కాలనీలోగల ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలకు అదే కాలనీకి చెందిన పొదిల వెంకటయ్య, రత్నమ్మల జ్ఞాపకార్ధంగా వారి కుమారులు రూ.30వేల విలువగల వాటర్ ప్లాంట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా ఎంఈవో లావూరి బాలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్ధుల విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోని విద్యలో మరింతగా రాణించాలన్నారు. కష్టపడి చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. దాతలు పొదిల శ్రీనివాస్‌రావు, విశాలాక్షి, హరిబాబు, వెంగమాంబ, నాగరాజు, అనిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలు, ఉపాధ్యాయులు నాగమణి, సాజిద్, సలీమా, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మీడియాపై కక్షసాధింపు చర్యలు ఆపాలి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** చంద్రబాబు ప్రభుత్వ అవినీతి అక్రమాలను వెలికితీస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న సాక్షి మీడియాపై దాడులు, కక్షసాధింపు చర్యలను వెంటనే ఆపాలని జర్నలిస్ట్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్లో నిరసన, ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం నిజాలను నిర్భయంగా రాసే సాక్షి మీడియాపై. జర్నలిస్టుపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేసులు ఎత్తివేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిజాలు రాసే సాక్షి మీడియాను అణగదొక్కాలని చూస్తూ అక్రమ కేసులు పెడుతే సహించబోమన్నారు. అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, లేకుంటే అన్ని జర్నలిస్ట్ సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యెరెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, వంగాల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం నకిలీ మద్యం కేసులో నిజాలను వెలికితీయకుండా సాక్షి మీడియా పై కేసులు పెడితే జర్నలిస్ట్ సమాజం ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చింతకింది గణేష్,పాశం అశోక్ రెడ్డి మర్రి మహేందర్‌రెడ్డి, అశ్వాక్, మీసాల శ్రీనివాస్, తెల్లమల్ల దశరథ,సల్వాది జానయ్య, లింగయ్యగౌడ్, కృష్ణ, రాంప్రసాద్,గిరి, మధు, వినోద్, కంది భజరంగ్ ప్రసాద్,బత్తుల శ్రీనివాస్ గౌడ్,ఆకాశ్, వెంకన్న, వెంకట్‌రెడ్డి,జానకిరాములు పాల్గొన్నారు.

# వికాస తరంగిణి సేవలు అమోఘం




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** వికాస తరంగిణి సేవలు అమోఘమని కాంగ్రెస్ నాయకులు, ఉండ్రుగొండ గిరి దుర్గం అభివృద్ధి చైర్మన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో సూర్యాపేట వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో శ్రీ చిన్నజీయర్ స్వామి పుట్టిన రోజు పురస్కరించుకొని పేదలకు బట్టలను పంపిణీ చేశారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా వికాస తరంగిణి జిల్లా బాధ్యులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తాను వైద్యుడిగా పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని అలాగే ఉచితంగా మందులు కూడా ఇచ్చి ఆదుకుంటానన్నారు. వికాస తరంగిణి జిల్లా బాధ్యులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేణుగోపాల స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు మురళీధరాచార్యులు, కాంగ్రెస్ నాయకురాలు, న్యాయవాది వూర గాయత్రి, డాక్టర్ ప్రశాంతి, వికాస తరంగిణి భక్తులు బజ్జూరి కృష్ణయ్య, గజ్జెల రవీందర్, మంజుల, జ్ఞానకుమారి, అరుణ, పద్మ పాల్గొన్నారు.

# సిపిఆర్‌పై అవగాహన



**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ పాఠశాల, కొమ్మాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుండె, ఊపిరితిత్తుల పునర్జీవనం (సిపిఆర్)పై శుక్రవారం విద్యార్థులకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ మాట్లాడుతూ ప్రతి వంద మరణాలలో పది మరణాలు గుండెపోటు వల్లేనని చెప్పారు. గుండె, ఊపిరితిత్తుల పునర్జీవనం సిపిఆర్ ద్వారా వారిని బ్రతికించవచ్చని తెలిపారు. సీన్ సేఫ్టీ నిర్ధారణ, బాధితుడి స్పందన, 108కి కాల్ చేయడం, శ్వాస పరిశీలించడం, చెస్ట్ కండీషన్ పరిశీలించే విధానం, గుండె పోటు రాకుండా ముందస్తు వ్యాయమం గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్, డాక్టర్ సౌమ్య, సూపర్‌వైజర్ లలిత, కస్తూరిభా స్కూల్ ప్రిన్సిపాల్ నాగమణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ గుప్తాతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బంద్‌కు సంపూర్ణ మద్దతు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం అమలు చేయాలని కోరుతూ నేడు బిసి జెఏసి తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్ధతును సిపిఎం ప్రకటించిందని జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్‌లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ, విద్య, ఉద్యోగ అవకాశాల్లో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్‌కు పంపితే ఆమోదించకపోవడం విచారకరమన్నారు. జరగబోయే బంద్‌లో నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. నాయకులు యాదగిరి రావు, సైదులు, గోపి, వెంకన్న, జ్యోతి, శ్రీకాంత్, రవి పాల్గొన్నారు.





## తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్ నిరసన

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ శుక్రవారం ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పిల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవం రోజు రోజుకు దెబ్బతినేలా కొందరు ప్రవర్తిస్తున్నారని అన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలోని ఉద్యోగికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతలపాటి చిన్నశ్రీరాములు మాదిగ, వల్దాసు జాని మాదిగ, చెరుకు వెంకటయ్య మాదిగ, గోపి మాదిగ, మనోజ్ మాదిగ, రాంబాబు మాదిగ పాల్గొన్నారు.

## ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గావాయి మీద సనాతన ధర్మంతో జరిగిన దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మం పేరుతో సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి చేయడం ఏమైనా చర్య అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మైలారం జంగయ్య, మాజీ ఎంపిటిసి మాందాల రామస్వామి, మాజీ ఉపసర్పంచ్ బొర్ర నరసింహ, ఊట్ల స్వామి పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో నిరసన



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నల్లజెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించి డిప్యూటి తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇంచార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ఎంఎస్‌పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ మాట్లాడుతూ దాడికి పాల్పడిన వ్యక్తితో పాటు దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించి శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలమర్తి రామ మాదిగ, వడ్డెపల్లి కోటేష్, కర్ల విజయ్, కాంతారావు, గంధం పాండు, శ్రీనివాసరావు, నాగేశ్వర్‌రావు, అంజయ్య, సత్యం రాజు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాలు



**ప్రజాపక్షం/గుండాల;** ప్రతి రైతు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి డా. యాకుబ్ మండల రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని పాచిల్ల గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, సుమారు 232 పశువులకు టీకాలను వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాల మిత్రలు గోవింద్, కిష్టయ్య, శ్రీను, నరేష్, శేఖర్, సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణ కాంగ్రెస్ నేతలకే డిసిసి పదవి

## ఎఐసిసి పరిశీలకులు సంజయ్ రౌత్‌కు వినతి




**ప్రజాపక్షం /భువనగిరిరూరల్:** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడి ఎంపికలో భాగంగా శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలో అభిప్రాయ సేక రణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ అభిప్రాయ సేకరణకుకు విచ్చే సిన ఏఐసీసీ పరిశీలకులు సంజయ్ రౌత్‌కు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అవ కాశం కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి గోదాస్ పృథ్వీరాజ్ వినపతి పత్రం అందజేశారు. తాను ఎన్ఎస్‌యుఐ, యువజన కాంగ్రెస్, పిసిసి కార్యదర్శిగా పని చేశానని డిసిసి అధ్యక్షుడిగా అవకాశమిస్తే పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఆయన తెలిపారు. అదేవిధంగా భువనగిరి పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జెండా మోసేది మా వంతు పదవులు దక్కించుకునేది, నామినేటెడ్ పదవులు పొందేది వేరే నాయకుల వంతు అవుతుందని కనీసం పార్టీ తరఫున కార్యకర్తలకు ఏ అవకాశాలు ఇచ్చారని డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డిని నిలదీశారు. కార్యక ర్తలు కష్ట పడందే భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఎలా వచ్చిందని ధ్వజ మెత్తారు. గత కొన్ని సంవత్సరాల నుంచి అధికారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడితే అని అధికారంలోకి వచ్చిందన్నారు. భువనగిరి పట్టణ నాయకులకే డిసిసి అధ్యక్ష పదవిని ఇవ్వాలని ఏఐసీసీ పరిశీలకులు సంజయ్ రౌత్ ముందర ధ్వజమె త్తారు. భువనగిరి పట్టణ నాయకులకి డిసిసి పదవి ఇవ్వాలని లేకుంటే ఊరుకునేది లేదని విమర్శించారు. ఈ సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బిజెపి కుట్రను తిప్పికొడుదాం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీలకు 42శాతం రిజ ర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం జరగనున్న బంద్‌ను విజయ వంతం చేయాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం బీసీ సంఘం నాయకులు బైక్ ర్యాలి నిర్వహించారు. బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, వ్యాపార, వాణిజ్య వర్గాల ప్రజలు, విద్యావేత్తలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు బంద్ పాటించి సహ కరించాలని కోరారు. కార్యక్రమంలో రాపోలు పర మేష్, కోల సైదులు, మాలోతు దశరద్‌నాయక్, శ్రీను, కోటయ్య, చేగొండి మరళీయాదవ్, మహేష్‌గౌడ్, దాస రాజు జయరాజు, వేమవరపు భీమరాజు, సలికిల పురం యాదగిరి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** బీసీ రిజర్వేషన్లను అమలు కాకుండా కుట్ర చేస్తున్న బిజెపి అవకాశవాద వైఖరిని గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పి కొట్టాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంలో రాస్తా రోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, గడ్డమీది నరసింహ, తూటి వెంకటేశం, సిలివేరు పెంటయ్య, సిఐటియు నాయకులు గుండెబోయిన బలరాం, కట్కూరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :**బీసీ రిజర్వేషన్ల సాధ నకు వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బీసీ జేఏసీ బంద్ ఫర్ జస్టిస్ పేరుతో 18 న తలపెట్టిన రాష్ట్ర బందుకు తెలంగాణ జన సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుం దని 42 శాతం రిజర్వేషన్లు సాధించుటకు తెలంగాణ సమాజమంతా మరోసారి తెలంగాణ ఉద్యమ తర హాలో ఉద్యమించాలని జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు. జిల్లా ఏవో (పరిపాలన అధి కారి) యం మోతీలాల్ నుకల జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఉపాధ్యక్షులు క్రాంతి కుమార్, కిరణ్, కార్యదర్శి పులి పాపయ్య,జగన్నాథం,ధీరావత్ వీరా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ నాయకులు ఈనెల 18న జరిగే బందును విజయవంతం చేయాలని మండల బీసీ జేఏసీ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్‌లో బిసి అఖిలపక్ష నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకొని మాట్లా డుతూ స్థానిక ఎలక్షన్లకు బీసీలు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. నేడు జరిగే బంధు ను ప్రతిబిసిబిడ్డ విజయవంతం చేయాలని వారన్నారు. ఈ కార్యక్ర మంలో బీసీ సంఘాల నాయకులు వివిధ కులాల అధ్యక్షులు పాల్గొన్నారు.





## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ప్రజాపక్షం/దేవరకొండ;** జనహిత మార్నింగ్ వాక్‌తో గ్రామాల్లో సమస్యలు పరిష్కారం అవుతాయని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని జటావత్ తండా, కొర్రతండాలలో జనహిత ఎంఎల్ఏ మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలలో ప్రజా ప్రతిని ధులు, అన్ని శాఖల అధికారులతో కలిసి పర్యటించి, గ్రామ ప్రజ లకు నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లా డి వారి సమస్యలకు పరిష్కారం చూపారు. ఈకార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, బిక్కు, జీవన్‌రెడ్డి, కొర్ర రాంసింగ్, లక్ష్మ ణ్, రాజు, బాలు, ఎంపిడివో డానియల్, తహశీ ల్దార్ మధుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం లోని గన్నెర్లపల్లి గ్రామ పంచాయతీ ధర్మతండాలో శుక్రవారం శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునా యక్ హాజరై ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, వెంకటయ్యగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బద్య, నారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, మల్లారెడ్డి, రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు సాదిక్, గోపాల్, రాజు, సేవ్య పాల్గొన్నారు.

## తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

**సంస్థాన్/నారాయణపురం :** మండల కేంద్రంలో ప్రభుత్వం నిరు పేద కుటుంబాలకు కళ్యాణి లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు కాకున్నా ఎలాంటి ప్రోటోకాల్ లేకుండా రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో చెక్కులను పంపిణీ చేయించడం రాజ్యాంగ విరుద్ధమని సిపిఐ మండల కార్య దర్శి దుబ్బాక భాస్కర్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం తహసి ల్దార్ శ్రీనివాస్ రెడ్డి పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని ఉన్న తాధికారులను కోరారు.

# ప్రమాదకర కల్వర్టులతో నిత్యం ప్రమాదాలు

## పట్టించుకోని అధికారులు,పాలకులు

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ భువన గిరి ప్రధాన రహదారి ఇరికిరుకు కల్వర్టులు, అత్యంత ప్రమాదకరమైన రీతిలో హెచ్చరికలు లేని కారణంతో నిత్య ప్రమాదాలు జరుగుతున్న సం ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి రోడ్డు పక్కనే కల్వర్టు ప్రమాదకరంగా మారడంతో డిసిఎం బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకున్నా ప్రమాదం జరగడంతో ప్రయాణి కులు భయ భ్రాంతులకు గురవడం సహజంగా మారింది. మండలంలోని తీర్మాలపురం, వాసాలమర్రి, పల్లెపహాడ్ స్టేజ్, వద్ద రహదారిపై ఉన్న కల్వర్టులు అత్యంత ఇరు కుగా ఉండటం, వాటి రక్షణ గోడలు అత్యంత నాసిరకంగా నిర్మించడం, ముఖ్యంగా అలాంటి డేంజర్ స్థలాల్లో ఎలాంటి హెచ్చరిక బోర్డులు, రేడియం బోర్డులు ఏర్పాటు చేయపోవడం చాలా గోరం, ఇది ముమ్మాటికీ ప్రధాన రహ దారి సంబంధిత అధికారులు, ప్రజా పాలకుల నిర్లక్ష్యం అని ప్రమాధానికి గురైన బాధితులు, ప్రయాణికులు మండిపడుతున్నారు.పేరుకే జాతీయ రహ దారి అని, నిత్యం గుజరాత్, మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్ తమిళనాడు, చెన్నై రాష్ట్రాలకు ఇతర ప్రాంతాల నుండి వందలాది అతిపెద్ద వాహనాలు రాకపోకలు సాగిస్తున్నా ప్రజల ప్రాణాలకు మాత్రం గ్యారెంటీ లేదు అని ఆవేదన చెందుతు న్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే మర మ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రయాణికులు కోరుతున్నారు.



